క్లుప్తంగా

రక్తదాన శిబిరానికి స్పందన



శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ, తదితరులు

నర్సాపూర్: జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన వచ్చిందని సీఐ షేక్‌లాల్‌మధార్ చెప్పారు. రక్తదాన శిబిరంలో రక్తం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. రక్తం ఇస్తే ఎలాంటి అనారోగ్య సమస్య రాదని, మళ్లీ మన శరీరంలో రక్తం అవసరం మేరకు తయారు అవుతుందని అవగాహన కల్పించారు. తాను ఇప్పటి వరకు 71 సార్లు రక్తదానం చేశానని సీఐ వివరించారు. ఈ శిబిరంలో 52 మంది పాల్గొని రక్తదానం చేశారని ఎస్‌ఐ గంగరాజు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ పాల్గొని మాట్లాడారు.

పోషక అవగాహన సదస్సు

మెదక్ మున్సిపాలిటీ: తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/ కళాశాల మెదక్‌లో గురువారం పోషక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి, పేరెంట్స్ కమిటీ మెంబర్స్ హాజరయ్యారు. సెలవుల్లో ఆరోగ్య, ఆహార విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన పాటలు, డాన్స్, స్కిట్ మొదలైనవన్నీ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్పీపీ ఉమారాణి, జేపీపీ స్వప్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి'

మెదక్‌జోన్: ఈనెల 13 ,14 తేదీల్లో రంగారెడ్డి జిల్లా బీఎంఆర్ సర్థా కన్వెన్షన్ మన్నెగూడలో నిర్వహించే టీఎస్‌యూటీఎఫ్ 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు కోరారు. గురువారం స్థానిక మండల విద్యాధికారి కార్యాలయంలో మహాసభల వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శిలు సుధాకర్, యేసయ్య, శేఖర్, భూషణం, మెదక్ మండలాధ్యక్షులు షాకీర్ అలీ, హవేలీ ఘన్పూర్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, తిరుపతి, పరంకుశం పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

మెదక్ రూరల్: పంటలకు చీడపీడలు సోకకుండా రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ మండల అధికారి నాగమాధురి సూచించారు. గురువారం హవేళిఘనపూర్ మండలంలోని కొత్తపల్లి, వాడీ గ్రామాల్లో వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓలు, రైతులు ఉన్నారు.

అమ్మకానికి సిద్ధంగా సేంద్రియ ఎరువు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చిట్కుల్ గ్రామ పంచాయతీలో వర్మీ కంపోస్ట్(సేంద్రియ ఎరువు) అమ్మకానికి ఉందని సర్పంచ్ గోపాల్‌రెడ్డి, కార్యదర్శి తిరుపతి అన్నారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డంప్ యార్డులో తడిచెత్తతో తయారు చేసిన సేంద్రియ ఎరువులు అమ్ముతున్నామన్నారు. ఒక్కో ప్యాకెట్‌లో కిలోన్నర వరకు సేంద్రీయ ఎరువు ఉంటుందని, ప్యాకెట్‌ను రూ. 30 కి అమ్ముతున్నామన్నారు. ఈ ఎరువులు పెరటి తోటలకు, కూరగాయల పంటల దిగుబడికి బాగా పనిచేస్తాయన్నారు. ఎరువులు అమ్మగా వచ్చిన డబ్బులను గ్రామ కార్మికుల కోసం వినియోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుధాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చాముండేశ్వరీ దేవికి మహాభిషేకం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చిట్కుల్ గ్రామ శివారులోని మంజీరా తీరాన వెలసిన చాముండేశ్వరీ అమ్మవారికి గురువారం మహాభిషేకం నిర్వహించారు. అమ్మవారి 40వ వార్షిక ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ముందుగా గణపతి పూజ, స్వస్తి వచనం, కలశ స్థాపన పూజలు చేశారు. కలశ స్థాపన పూజ అనంతరం అర్చకులు కలశాలతో నీళ్లు తీసుకొచ్చి అమ్మవారికి క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం చేశారు. అమ్మవారి ఎదురుగా ఉన్న బ్రహ్మి, కాళి, వైష్ణవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చాముండేశ్వరీ సమితి, శాక్తమండల్ సభ్యులు పాల్గొన్నారు.

కళాశాలలో సంబరాలు



బతుకమ్మ, బోనాలతో మహిళలు

నర్సాపూర్: నర్సాపూర్‌లోని విష్ణు ఫార్మసీ కాలేజీలో గురువారం సంప్రదాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించారు. బీవీ రాజు కాలేజీలోని గణపతి ఆలయం నుంచి బోనాలు, బతుకమ్మలను మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు ఊరేగించారు.

వివేకానంద అడుగుజాడల్లో నడవాలి

ఘనంగా స్వామి వివేకానంద జయంతి



నర్సాపూర్‌లో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీజేపీ నాయకులు

మెదక్‌జోన్: మెదక్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో వివేకానంద జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): రామాయంపేటలో వివేకానందుడి విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌ఐ రంజిత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాదగిరి, సహకార సంఘం అధ్యక్షుడు చంద్రం, రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు వివేకానంద యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువజన సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని అంతారంలో సర్పంచ్ అశోక్‌గౌడ్, యూత్, ఉపసర్పంచ్ నరహరి, ప్రకాశ్‌గౌడ్, సత్యనారాయణ, చెన్నయ్య, శేఖర్‌గౌడ్, షాదుల్లా, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్: మండలంలోని మల్కాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మహాదేవి, ఉపసర్పంచ్ ఆంజనేయులుగౌడ్, ఎంపీటీసీ వెంకటమ్మ, కార్యదర్శి మహేందర్‌రెడ్డి, యువత, హెచ్‌ఎం చంద్రం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలో జరిగిన కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు తదితరులున్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువకులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): మండలంలో జరిగిన కార్యక్రమంలో నవ్యభారతి యువజన సంఘం అధ్యక్షుడు భాస్కర్, సర్పంచ్ సుప్రజా, నాయకులు పాల్గొన్నారు.

మెదక్ రూరల్: మండలంలో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది, బీజేపీ సీనియర్ నాయకుడు రాజశేఖర్, యువజన సంఘం సభ్యులు, తహసీల్దార్ నవీన్, సర్పంచ్ సవిత పాల్గొన్నారు.



పెద్దశంకరంపేటలో..



తూప్రాన్: మల్కాపూర్‌లో

చేగుంట(తూప్రాన్): మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్‌ఎం రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ఎంపీపీ హరికృష్ణ, నేచర్ ఐకాన్‌యూత్ సభ్యులు, నాయకులు తదితరులున్నారు.

నర్సాపూర్: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలోని ఆయన విగ్రహానికి ఆయా పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మల్లేశ్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, తెలంగాణ రాష్ట్ర బంజారా ఎంప్లాయీస్ సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్ ఆధ్వర్యంలో ఏబీవీపీ నర్సాపూర్ కార్యదర్శి అక్షయ్‌గౌడ్, ఎస్‌ఐ గంగరాజు, విద్యా ర్థులు తదిదతరులున్నారు.

అల్లాదుర్గం(మెదక్): మండలంలో నిర్వహించిన వేడుకల్లో పోలీసుల ఆధ్వర్యంలో యువతకు 2కే రన్ పోటీలు నిర్వహించారు. బాలుర జెడ్పీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నేఎస్‌ఐ దేవిదాస్, తపస్ మండల ప్రధాన కార్యదర్శి స్వామి, జిల్లా కార్యదర్శి నరేందర్‌గౌడ్ తదితరులున్నారు.



కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో..



చిలప్‌చెడ్(నర్సాపూర్): అంతారంలో..



మనోహరాబాద్(తూప్రాన్): కాళ్ళకల్‌లో ..



అల్లాదుర్గం(మెదక్): జెడ్పీ పాఠశాలలో..



శివ్వంపేట(నర్సాపూర్): చండిలో..



టేక్మాల్(మెదక్): మండలంలో..



రామాయంపేటలో నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, సీఐ

ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యం

నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్ద శంకరంపేట మండలంలో ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమంపై అ. ధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు కంటి వెలుగుపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా, వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, సర్పంచ్ సత్యనారాయణ, రైతుబంధు మండల అధ్యక్షుడు సురేష్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దత్తు, పీఏసీఎస్ చైర్మన్ సిద్ధ సంజీవరెడ్డి, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, వైద్యురాలు సారిక, పీహెచ్‌సీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీల పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌ను వినియోగించుకోవాలి

జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత



చెక్కులను అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్

మనోహరాబాద్(తూప్రాన్): సీఎం రిలీఫ్ ఫండ్‌ను నిరుపేదలు వినియోగించుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో జెడ్పీ క్యాంప్ కార్యాలయంలో పలువురి లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగేందర్‌రెడ్డి, దండుపల్లి ఉప సర్పంచ్ మహేందర్‌గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ భిక్షపతి, నాయకులు రమేష్‌గౌడ్, ఆంజనేయులు, బండి నరేందర్‌గౌడ్, సుధాకర్, యాసిన్ తదితరులున్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఎంకగోని ధన్‌రాజ్‌గౌడ్‌కు రూ. 32వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రామాగౌడ్ లబ్ధిదారుడికి పంపిణీ చేశారు.

ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ అందిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని చెర్లపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.1.50 లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీని గురువారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హైదరాబాద్‌లో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, నాయకులు, నరేందర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, కృష్ణాగౌడ్, నర్సింలు పాల్గొన్నారు.

సన్మానం



సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పాపన్నపేట(మెదక్): సైన్స్ ఫెయిర్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన నాగసాన్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని నందిని ఉపాధ్యాయులు, మండల విద్యాధికారి నీలకంఠం సన్మానించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి అంజాగౌడ్, కాంప్లెక్స్ హెచ్‌ఎం నవీన్, హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి, గాలి పటాలు ఎగురవేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పండగ విశిష్టతను తెలియజేశారు.



రామాయంపేట(మెదక్): విద్యార్థుల వేషధారణ



మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్‌లో వివేకానంద పాఠశాలలో..



తూప్రాన్: కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాలలో..



చేగుంట(తూప్రాన్): వల్లభాపూర్ పాఠశాలలో..

ప్రభుత్వ పాఠశాలల పరిశీలన



తూప్రాన్: వస్తువులను పరిశీలిస్తున్న అధికారులు

తూప్రాన్: మండలంలోని యావపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల, విద్యార్థుల పనితీరు బాగుందని విద్యాశాఖ సెక్రెటరీ డైరెక్టర్ రాధరెడ్డి, సహాయకురాలు లత మాధవిలతో జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్‌తో కలిసి సందర్శించారు. కార్యక్రమంలో ఎస్‌ఓ జ్యోతి, ఎంఈఓ యాదగిరి, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు విద్యాబోధన అర్థమయ్యే రీతిలో చేయాలని ఎంఈఓ నీలకంఠం తెలిపారు. మండలంలోని బొడ్మట్‌పల్లి, మెర్గోనికుంటతాండా, కాద్లూర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల్లో పలు రికార్డులను పరిశీలించి, విద్యార్థుల సమర్థ్యాలను పరీక్షించారు. ఇందులో హెచ్‌ఎంలు సాజిద్‌పాషా, సుల్తానా, జయశ్రీ, రాజు, ఎంఐఎస్ శ్రీకాంత్, ఐఈఆర్‌పీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

కౌడిపల్లి(నర్సాపూర్): ఆర్టీసీ సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ బస్ డిపో ఏడీసీ సిద్దిరాములు తెలిపారు. గురువారం కౌడిపల్లి బస్టాండ్‌లో ఆర్టీసీ ప్రచార రథం ద్వారా కళాజాత నిర్వహించి ఆర్టీసీ సేవలు, రాయితీలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ప్రతినిధులు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ **ఎంపీతోనే అభివృద్ధి పనులు**

చేగుంట(తూప్రాన్): ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డితోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని నార్సింగి ఎంపీపీ సబిత అన్నారు. ఆమె మాట్లాడుతూ.. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి మంజూరీ చేయించిన పనులకు, ఎమ్మెల్యే తానే చేశానని చెప్పుకోవడం ఏమిటని ప్రశ్నించారు. వైస్ ఎంపీపీ సుజాత, రాజేశ్, సర్పంచ్ తదితరులు ఉన్నారు.

◆ **ఆర్టీసీ సేవలపై కళాజాత**

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రం కొల్చారంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం మెదక్ ఆర్టీసీ డిపో కళాబృందం ఆధ్వర్యంలో ఆర్టీసీ సేవలపై అవగాహన కల్పించారు. ప్రచార రథంతో వచ్చిన కళాబృందం సభ్యులు ఆర్టీసీ సేవలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కళాబృందం సభ్యులు, ఆర్టీసీ సిబ్బంది సిద్ధి రాములు, లక్ష్మణ్, దుర్గాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

◆ **బీటీ రోడ్డు పనుల పరిశీలన**

చిలప్‌చెడ్(నర్సాపూర్): త్వరలోనే చిట్కుల్ మినీ వంతెన వద్ద ఆగిపోయిన బీటీ రోడ్డు పనులు పూర్తవుతాయని ఆర్‌అండ్‌బీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని చిట్కుల్ శివారులో మెదక్ - సంగారెడ్డి ప్రధాన రహదారిపై జరుగుతున్న బీటీ రోడ్డు పనులను పరిశీలించారు. పనుల్లో ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు.

◆ **ముళ్లపొదలను తొలగించాలి**

రామాయంపేట(మెదక్): పట్టణ శివారులో ఉన్న కొచ్చెరువు వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన కట్టపై ముళ్లపొదలను తొలగించాలని పట్టణానికి చెందిన యువకులు గురువారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, సీఐ చంద్రశేఖర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ముళ్లపొదలు తొలగించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే కొంతవరకైనా ఆత్మహత్యలను అరికట్టే వీలుంటుందని యువకులు పేర్కొన్నారు.

◆ **పండ్లు, బ్రెడ్స్ పంపిణీ**

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లి పీహెచ్‌సీలో రోగులకు బీజేపీ నాయకులు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, వెల్మకన్న ఇన్‌చార్జి సర్పంచ్ రాజేందర్, నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ రాజేందర్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ తదితరులున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

◆ **ఫుడ్ ఫెస్టివల్**

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని చందంపేట ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నోడల్ ఆఫీసర్ విశ్వనాథం ప్రారంభించారు. హెచ్‌ఎం రామచంద్రరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ **ఇళ్ల పట్టాలు ఇవ్వాలి**

మెదక్‌జోన్: మంబోజిపల్లి గ్రామస్తులకు ఉచితంగా ఇళ్ల పట్టాలు ఇవ్వాలని మెదక్ సిటిజన్ ఫోరం నాయకులు గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఫోరం నాయకులు కొండల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, నాగభూషణం, నర్సింలుగౌడ్, భుజంగరెడ్డి, పీడీ ఆనందం, ధశరథ, జీవరత్నం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

◆ **ఫ్లెక్సీలను తొలగించాలి**

మెదక్‌జోన్: పట్టణంలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని పట్టణ కాంగ్రెస్ నేత షేక్ సల్మాన్ గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

◆ **ఉత్సాహంగా 2కే రన్**

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు.. ఈ కార్యక్రమాన్ని అల్లాదుర్గం సీఐ జార్జ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీరమేష్, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, ఏఎస్‌ఐ అశోక్ తదితరులున్నారు.

రెండో విడత పక్కాగా నిర్వహించాలి

గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి



తూప్రాన్: మాట్లాడుతున్న ముత్యంరెడ్డి

తూప్రాన్: ఈ నెల 18 నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని గడా ముత్యం రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్యాంప్రకాశ్, ఎంపీడీఓ అరుంధతి, వైద్యాధికారి జోత్స్నదేవి, సీహెచ్‌ఓ బాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ అధ్యక్షతన వైద్య సిబ్బంది కంటి వెలుగు నిర్వహణపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఈ నెల 18 నుంచి మండలంలో ప్రారంభం కానున్న కంటివెలుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. గురువారం మండల కేంద్రమైన చిలప్‌చెడ్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వినోదరెడ్డి అధ్యక్షతన కంటివెలుగు కార్యక్రమంపై సర్పంచ్‌లు, కార్యదర్శులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): చీకటి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి కోరారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు పాపన్నపేటలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ మహేందర్, వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచ్‌లు, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): కంటి వెలుగు కార్యక్రమానికి నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని వైద్యురాలు డాక్టర్ షాలిని కోరారు. టేక్మాల్‌లో ఎంపీపీ స్వప్నరవి అధ్యక్షతన కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణపై సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో జిల్లా కోఆప్షన్ సభ్యులు యూసుఫ్, ఎంపీడీఓ లక్ష్మీ, వైద్యురాలు కృతిక, ఆరోగ్య విస్తరణ అధికారి సుగుణాకర్, పబ్లిక్ హెల్త్ నర్స్ వసంత, సూపరింటెండెంట్ విష్ణువర్ధన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మండల ఎంపీపీ సిద్ధిరాములు, ధర్మారం ఆస్పత్రి డాక్టర్ హరిప్రియ ఆధ్వర్యంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటలక్ష్మి, ఎంపీఓ రాజేందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు అనూష, అమరసేనారెడ్డి, లద్దప్రీతి, ఎంపీటీసీలు లహరి రెడ్డి, బాల్‌రెడ్డి, సురేష్, కో ఆప్షన్ సభ్యులు గౌస్, హెల్త్ సూపర్‌వైజర్ శ్యామల, ఉజ్వల రాణి, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.



చిలప్‌చెడ్‌లో అవగాహన కల్పిస్తున్న అధికారులు